

## చెప్పుకోండి

- పచ్చ పచ్చని తల్లి..
  పసిడి పిల్లల తల్లి?

  **- పనస పండు**

- పచ్చన్ని పొదలోన విచ్చుకోనుంది.
  తెచ్చుకోబోతేను గుచ్చుకుంటుంది?

  **- మొగలి పువ్వు**

- పచ్చపచ్చని తోటలో ఎర్రెర్రని
  సిపాయిలు?

  **- మిరప పండ్లు**

## పెద్దల మాట



ఏ ఆదర్శమూ
లేని మనిషి..
తెడ్డులేని నావ
లాంటివాడు.
**- మహాత్మా గాంధీ.**

## మీకు తెలుసా?



**మహిళల అందాల పోటీల లాగే.. ఒంటెలకు కూడా ఏటా అందాల పోటీలు నిర్వహిస్తారు. అంతర్జాతీయ ఒంటెల సంఘం నిర్వహించే ఈ పోటీలకు సౌదీ అరేబియా ఆతిథ్యం ఇస్తుంది. ఇందులో గెలుపొందిన ఒంటెల యజమానులకు వందకోట్లకు పైగా ప్రైజ్ మనీ అందుతుంది.**

## రంగులేయండి



**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**



## హిందీ కథ

# షికాయితు

... ✍ పత్తిపాక మోహన్

**ఓపాలి** ఎవలో మన నస్రుద్దీన్ గాడిదిని ఎత్తుకవోయిండ్లు. గాడిది కనవడక ఊరంత గాలిచ్చిండు నస్రుద్దీన్. ఆళ్లీల్లు అందరినీ అరుసుకున్నడు. ఏడ దొర్కలే! శివరాకర్కి.. పోలీస్ ఠాణాల షికాయితు దర్జు జేద్దామని వోయిండు. అమీన్ సాబ్ నస్రుద్దీన్‌ను సూశి.. ''ఎందుకచ్చినవ్!?'' అంట అడిగిండు. ''నా గాడిదిని ఎవలో తోల్కవోయిండ్లు. షికాయితు ఇయ్యనీకి అచ్చిన!'' అన్నడు నస్రుద్దీన్. ''సరే.. అయితే!'' అని కాయిదం, పెన్ను తీసుకున్నడు అమీన్‌సాబ్. ''శెప్పు.. గాడిది ఎట్ల వోయింది. ఏమైందో శెప్పు.. రాసుకుంట!'' అన్నడు అమీన్‌సాబ్. ''ఎట్ల వేయిందో తెలుత్తె నేనెందుకు సూస్కుంట గూసుంట. దొర్క వట్టుక పోతునా! నువ్వు మరీ ఇచ్చింత్రం జేత్తున్నవ్!'' అనుకుంట సర్రసర్ర బైటికి నడిశిండు.



## పూరించండి



**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

R B C A

| | | | |
|---|---|---|---|
| | | | |

## టంగ్ ట్విస్టర్స్

Green glass
globes glow
greenly

## పద్యం - భావం

**కలుష మానసులకు గాన్పింపగారాదు**
**అడుసులోన భానుడడగినట్టు**
**తేటనీరు పుణ్యదేహమట్లుండురా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** బురదలో సూర్యుని ప్రతిబింబం ఏ విధంగా కనిపించదో.. అలాగే పాప చిత్తులకు జ్ఞానం కనిపించదు. నిర్మలమైన తేటనీటిలో సూర్యుని ప్రతిబింబం ప్రకాశవంతంగా కనిపించినట్టే పరిశుద్ధమైన మనస్సుగల పుణ్యాత్ములకు మాత్రమే జ్ఞానం గోచరిస్తుంది.